## మున్సిపాలిటీ ఖ్యాతిని చాటిన ఉద్యోగులు




# PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య వేడుకలు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 231 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- ఆదివారం 16 ఆగస్టు 2026


## నీటి హక్కుల విషయంలో
# రాజీపడేదే లేదు

● పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..రైతుల కండ్లల్లో ఆనందం చూస్తాం ● విద్యాసూచీలో రాష్ట్రాన్ని 18వ స్థానానికి చేర్చాం ● మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ● టీజీఐపాస్ ద్వారా 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం ● 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● గోల్కొండ కోటలో జాతీయ జెండావిష్కరణ

**హైదరాబాద్,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ నీటి బొట్టునూ సాధించి తీరుతామన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల కండ్లల్లో ఆనందం చూస్తామని వ్యాఖ్యానించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తమ 32 నెలల పరిపాలనలోసాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలు, మిగతా2లో...



## దేశ భవిష్యత్ ప్రగతికి
# సరికొత్త దిశానిర్దేశం

● ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం ● ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం ● సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశ 80వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యు ఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమైన పునాదిగా మోడీ అభివర్ణించారు. మిగతా2లో...

## భారత్ ప్రత్యేక గౌరవాన్ని
# సంపాదించుకుంది

- అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాలూ కలిసి పని చేస్తున్నాయి
- అంతర్జాతీయ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కృషి
- అంతర్జాతీయ స్వాతంత్ర్య వేడుకల వేళ రష్యా అధ్యక్షుడి ప్రశంసలు
- అంతర్జాతీయ ద్రౌపదీ ముర్ము, మోడీలకు పుతిన్ శుభాకాంక్షలు




# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

**సిద్దిపేట, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట పట్టణంలోని వైశ్య కన్వెన్షన్ భవనంలో మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సిద్దిపేట జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లాంఛనంగా మిగతా2లో...



## కేసీఆర్..సాగుపై
# చర్చకు సిద్ధమా?

● అసెంబ్లీలో చర్చిద్దాం రండీ..రేషన్ కార్డు పేదల ఆత్మగౌరవం
● జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు : ముఖ్యమంత్రి
● సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం




**మెదక్,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** "తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఆ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్.. తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి సాగు చేశాడు. తాము రైతులకు మేలు చేస్తుంటే ఫామ్‌హౌస్‌లో పడుకుని మాపై విమర్శలు చేస్తున్నాడు. సంగారెడ్డి గడ్డ నుంచి సవాల్ చేస్తున్నా.. రైతులకు తాము చేసిన మేలేంటో... మీరు చేసిన అన్యాయం ఏంటో చర్చించేందుకు అసెంబ్లీకి రండీ" అని ముఖ్యమంత్రి మిగతా2లో...

## కళ్యాణలక్ష్మి రద్దుకు
# కాంగ్రెస్ కుట్ర

- ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేస్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేలు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రతిపక్షాలు మాత్రమే చెప్పడం లేదనీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సొంత పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధే ప్రభుత్వ పెద్దలపై అవినీతిని బట్టబయలు చేసే పరిస్థితి వచ్చిందంటే మిగతా2లో...





# నిరుద్యోగులకు తీపి కబురు

**హైదరాబాద్,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో నిరుద్యోగులకు శుభవార్త. వచ్చే వారం నుంచే వరుసగా కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సన్నాహాలు చేస్తోంది. కమిషన్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య మిగతా2లో...

## చరిత్ర తెలుసుకుంటేనే ...
# భవిష్యత్ నిర్మాణం

- టిఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత



**హైదరాబాద్,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన మిగతా2లో...

## ప్రజల అవసరాలు గుర్తించి
# సంక్షేమ పాలన

అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి
స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను మిగతా2లో...

# నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదు

(మొదటి పేజీ తరువాయి)

వాటి ఫలితాలను ఆయన సోదాహరణంగా ఏకరువు పెట్టారు. 2025-26లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,932 (దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం అధికం)గా ఉండటాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలమని ఆయన అభివర్ణించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు 1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. వరి సాగు, విస్తీర్ణంలో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందంటూ హర్షం వ్యక్తం చేశారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు చెప్పారు. **విద్యాసూచీలో 18వ స్థానం** విద్యారంగంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్పష్టమైన ఫలితాలనిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో వందకుపైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణమే లక్ష్యమని చెప్పారు. వీటిలో ఇప్పటికే 105 స్కూళ్లను మంజూరు చేశామనీ, 84 బడులకు అనుమతులిచ్చామని వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామనీ, డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 212 శాతం పెంచామని గుర్తు చేశారు. దాదాపు 22 లక్షల మంది పిల్లలకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. జూనియర్ కాలేజీల్లో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నట్టు వివరించారు. 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయిబర్స్‌మెంట్‌ను వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చామని చెప్పారు. **ఆ మాణిక్యాల కోసం సీఎం కప్** గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే క్రీడా విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు గచ్చిబౌలిలో స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేశామని అన్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ను నిర్వహించినట్టు వివరించారు. త్వరలో తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -2026'ను నిర్వహించబోతున్నట్టు సీఎం ప్రకటించారు. యువతకు విద్యతో పాటు నైపుణ్య కోర్సుల్లో శిక్షణను అందిస్తూ ఉద్యోగవకాశాలను పెంచామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామనీ, టీజీపీఎస్సీ ద్వారా 456, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 7,435 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. నోటిఫికేషన్లు ఇచ్చే బాధ్యత తమదనీ, చదువుకుని ఉద్యోగాలు దక్కించుకోవాల్సిన బాధ్యత యువతదని సూచించారు. ఇతర వ్యాపకాల వైపు మళ్లకుండా పరీక్షలకు సిద్ధపడాలని విద్యార్థులను కోరారు. **వెల్లువలా పెట్టుబడులు... ?** టీజీఐపాస్ ద్వారా ఇప్పటికే రూ.1.29 లక్షల పెట్టుబడులు సాధించామనీ, వీటితో 78 వేలకు పైగా ఉద్యోగవకాశాలు రాబోతున్నాయని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరినట్టు చెప్పారు. 2025-26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయనీ, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12.14 లక్షలకు పెరిగాయని తెలిపారు. హైదరాబాద్ లో ఇప్పటికే 355కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు ఉన్నాయనీ, 2026లో కొత్తగా 40 సెంటర్లు వచ్చాయని తెలిపారు. దీంతో రాష్ట్రం పెట్టుబడులకు చిరునామాగా మారుతున్నదని సీఎం హర్షం వ్యక్తం చేశారు. **2034 నాటికి కోటి మంది మహిళలు కోటీశ్వరులు** 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు, ఆర్థిక సాయాల కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలను అందించామన్నారు. వడ్డీ లేని రుణాల కింద రూ.1,900 కోట్ల రాయితీని విడుదల చేసినట్టు తెలిపారు. మహిళలను పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మార్చామన్నారు. **సామాజిక భద్రతకు పెద్దపీట** తమ ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. రెండో దశలో 2.50 లక్షల కొత్త ఇండ్ల మంజూరుతోపాటు క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన వారికి కొత్తగా ఫించన్లకు మంజూరు హామీనిచ్చారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లును ఆమోదించామని, మొత్తం వ్యయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి 12.4 శాతం కేటాయించామని తెలిపారు.

# కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పాలన ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైకోర్టు తీర్పు మాటున కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను ఏఐసీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా మార్చిందని ఆరోపించారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోడీ సైతం రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. అవినీతిపై మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో లేదా రాజకీయ వేదికలపై అవినీతి ఆరోపణలు చేయడం వల్ల ప్రజలకు ప్రయోజనం లేదన్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గతంలో ఈడీ దాడులు నిర్వహించిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారో, విచారణ ఎక్కడికి చేరిందో ప్రజలకు స్పష్టత లేదన్నారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.ఐదు లక్షలు లేదా రూ.ఆరు లక్షల సాయం పొందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వందలాది నిబంధనలు, షరతులు విధిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే వస్తున్నాయని అన్నారు. సామాన్యుడి అవసరాలను పట్టించుకోకుండా, అధికారంలో ఉన్నవారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజా పాలన కాదన్నారు. **కుటుంబం కోసమే పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి** రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపదేపదే చెప్తున్నారనీ, ఆయన పనిచేస్తున్నది రాష్ట్రం కోసం కాదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుడికి భూములు, కాంట్రాక్టులు, నిధులు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎనుముల తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులకుభూములు ఎలా సమకూర్చాలి, వారికి ఎలా సంపద దోచిపెట్టాలి, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులకు ఎలా ప్రయోజనాలు కల్పించాలి అన్నదానిపైనే సీఎం దృష్టి ఉందన్నారు. ఎవరి ప్రయోజనాలు కాపాడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, యువత హక్కులు వంటి అన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను సమీక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, గతంలో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలనీ, అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, కుటుంబ ప్రయోజనాలకు పాలనను పరిమితం చేస్తే ప్రజలు తగిన సమయంలో సమాధానం చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు. **ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హైకోర్టు తీర్పు** కళ్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కళ్యాణలక్ష్మి అంశంలో హైకోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. లక్షలాది మంది ఆడబిడ్డల జీవితాలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన ఆ పథకంపై స్పందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం లేకుండా పోయిందా?అని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కళ్యాణలక్ష్మి పథకాన్నే నిర్వీర్యం చేసే పరిస్థితికి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. **సంక్షేమ పథకాలకు మంగళం** బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా రద్దు చేస్తోందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కిట్‌ను రద్దు చేశారనీ, కళ్యాణలక్ష్మిని నిర్వీర్యం చేస్తున్నారని, షాదీ ముబారక్‌ను పక్కన పెట్టారని, రైతు బీమాను కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన కార్యక్రమంగా మారిందన్నారు. నల్సార్ విద్యార్థుల ఆత్మగౌరవ పోరాటానికి కేటీఆర్ మద్దతు ప్రకటించారు.

ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నించే హక్కును, ఆత్మగౌరవం కోసం నిలబడే హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నిస్తే వారిని అణచివేయడం కాకుండా, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్నవారి బాధ్యత అని అన్నారు.

# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని చెప్పారు. అలాగే నెక్స్ట్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6ఉ సాంకేతికతను దేశంలోని మూలమూలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు.ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్' ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారత్ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

**న్యూఢిల్లీ, 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా దేశాల మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు.భారత అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టంచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆండ్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# చరిత్ర తెలుసుకుంటేనే ...భవిష్యత్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు. ఆనాటి బ్రిటీష్ వాళ్ల పరిపాలన, ఆలోచనా విధానాన్ని వీడాలని కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్..సాగుపై చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

ఎనుముల రేవంత్‌రెడ్డి చాలెంజ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన సభలో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని హితవు పలికారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12 వేల చొప్పున రూ.36 వేల కోట్లను70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారని, మనం సిద్దిపేట లో లాంఛనంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించుకుంటున్నామని అన్నారు. గతంలో కొత్తగా పెళ్లి అయిన రేషన్ కార్డులు వచ్చేవి కావని, ప్రజా పాలన ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్తగా 16 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ.. 365 రోజులు కొనసాగుతుందని రేషన్ కార్డులతో పాటు ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలుగా తమకు రేషన్ కార్డు రాలేదని గత ఏడాది ప్రజా ప్రభుత్వం రాగానే తమకు రేషన్ కార్డు వచ్చిందని,రేషన్ కార్డు రాగానే ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పొందుతున్నామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి ,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , పద్మశాలి ఫెడరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ ,లైబ్రరీ చైర్మన్ ధరిపల్లి చంద్రం , ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,వివిధ గ్రామాల సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిజిపిఎస్‌సి ఛైర్మన్ బుర్రా వెంకటేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్ర సంగించారు. వచ్చే వారం నుంచి వరుస నోటిఫికేషన్లు జారీ చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు వెల్లడించారు. ఉద్యోగార్థుల భవిష్యత్తును దృ ష్టిలో ఉంచుకుని నియామక ప్రక్రియలోని ప్రతి ద శలోనూ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఛైర్మన్ సూచించా రు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్ వంటి ఆధునిక డిజిటల్ సాంకేతికతలను పరీక్షలు, ఫలితాల ప్రక్రియలో వినియోగించనున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగ యువత నమ్మకాన్ని నిలబెడుతూ ఉద్యోగాల భర్తీ చేపడతామని స్పష్టం చేశారు. కమిషన్ సభ్యులు డాక్టర్ అమీర్‌ఉల్లాఖాన్, రజనీ కుమారి, సి.చంద్రకాంత్ రెడ్డి, ప్రొ ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్, కార్యదర్శి ఎం.హరితలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం.పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

# మున్సిపాలిటీ ఖ్యాతిని చాటిన ఉద్యోగులు

### కల్లూరు మున్సిపాలిటీకి ఘన గౌరవం

### ఉత్తమ ఉద్యోగులుగా ముగ్గురికి ప్రశంసా పత్రాలు అందజేత

**కల్లూరు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో కల్లూరు మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు లభించింది. మున్సిపాలిటీ తరపున వివిధ విభాగాల్లో విశేష సేవలు అందిస్తున్న ముగ్గురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి ప్రశంసా పత్రాలతో సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ చేతుల మీదుగా కల్లూరు మున్సిపాలిటీకి చెందిన ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగులుగా సర్టిఫికెట్లు అందుకున్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అదేవిధంగా జన గణన డీలింగ్ అసిస్టెంట్ గా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఎం. తనూజ, కంప్యూటర్ ఆపరేటర్ ఎ. నాగరాజు, శానిటేషన్ సిబ్బంది కె. అంజలి తమ తమ విభాగాల్లో అంకితభావంతో, సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఈ ప్రతిష్టాత్మకమైన గౌరవాన్ని







అందుకున్నారు.మున్సిపాలిటీ పరిపాలనలో రెవెన్యూ వసూళ్లు, కంప్యూటర్ ఆధారిత సేవలు, ప్రజలకు అందుతున్న మున్సిపల్ సేవలు, పారిశుధ్య నిర్వహణ వంటి కీలక విభాగాల్లో ఉద్యోగుల కృషి ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందడం ద్వారా కల్లూరు మున్సిపాలిటీ సిబ్బంది సేవా స్ఫూర్తికి మరింత ప్రోత్సాహం లభించింది. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఎం. తనూజ, ఎ. నాగరాజు, కె. అంజలిని మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, గౌరవ కౌన్సిలర్లు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ సిబ్బంది అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల అంకితభావం, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధతకు లభించిన ఈ గుర్తింపు కల్లూరు మున్సిపాలిటీకి గర్వకారణం. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ అవార్డు స్ఫూర్తినిస్తుంది అని మున్సిపల్ అధికారులు తెలిపారు.

# అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య వేడుకలు

### టీజీవో కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మహనీయుల ఆశయాలు భావితరాలకు మార్గదర్శకం

### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎన్నో కన్నీటి జ్ఞాపకాలు.. లెక్కలేనన్ని త్యాగాలు.. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని అమరవీరుల ధైర్యం.. మహనీయుల సుదీర్ఘ పోరాటాల ఫలితమే నేటి స్వేచ్ఛా భారతమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి లు అన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ కుటుంబాలను, సుఖాలను, చివరికి ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు హృదయంలో పదిలపరచుకోవాలని పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఖమ్మంలోని టీజీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి స్ఫూర్తితో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక ఎందరో అమరుల కన్నీళ్లు, రక్తం, త్యాగం దాగి ఉందని గుర్తు చేశారు. **స్వేచ్ఛ అంటే బాధ్యత కూడా..**స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవంతో జీవించే హక్కును పొందడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కులం, మతం, ప్రాంతం, భాష వంటి భేదాలకు అతీతంగా దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. మహనీయుల ఆశయాలను పుస్తకాలకే పరిమితం చేయకుండా మన ఆలోచనల్లో, ఆచరణలో ప్రతిబింబింపజేసినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని చెప్పారు. **భావితరాలకు త్యాగాల స్ఫూర్తి అందాలి** జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట చరిత్రను నేటి తరం విద్యార్థులు, యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ కోసం మహనీయులు ఎదుర్కొన్న కష్టాలు, జైలు జీవితం, త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని అన్నారు. దేశ అభివృద్ధి కేవలం ప్రభుత్వాల బాధ్యత కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే బలమైన, సమానత్వ భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహనీయుల కలల భారతాన్ని నిర్మించేందుకు నిజాయితీ, నిబద్ధత, మానవత్వం, దేశభక్తి ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకాలు కావాలని ఆకాంక్షించారు. యువత దేశ భవిష్యత్తు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, టీజీవో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కొండపల్లి శేషు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్, అనంత్, హరీష్, బాలాజీ, జిల్లా బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి. జ్యోతి, శాంతి, డాక్టర్ బి. శ్రీనివాసరావు, డాక్టర్ కె. కార్తీక్, డాక్టర్ ఆర్. సుజిత్ రెడ్డి, కృష్ణార్జునరావు, సిహెచ్. కృష్ణ కిరీటి, ఉమామహేశ్వర్ రెడ్డి, రామారావు, ఎస్.వి.కె. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల త్యాగాలే మన స్వేచ్ఛకు పునాది

### - టిడిపి కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - స్వాతంత్ర్య సమరయోధుడు కృష్ణమూర్తి (91) ప్రత్యేక ఆకర్షణ

### - పోరాట గీతాలతో నాటి జ్ఞాపకాలను నెమరువేసిన వైనం

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉదయపు వేళ... జాతీయ జెండా రెపరెపలాడుతుండగా, స్వాతంత్ర్య సమరయోధుడి గళంలో వినిపించిన పోరాట గీతాలు నాటి స్వాతంత్ర్య ఉద్యమ జ్ఞాపకాలను కళ్లముందు నిలిపాయి. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి భావంతో సాగిన ఈ దృశ్యం పలువురిని భావోద్వేగానికి గురిచేసింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.టిడిపి రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కోరిక మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర నాయకులు, హడ్ హక్ కమిటీ సభ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు ముఖ్యఅ



తిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జెండాకు వందనం చేసి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ వేడుకల్లో పాల్గొన్న 91 ఏళ్ల స్వాతంత్ర్య సమరయోధుడు కృష్ణమూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన స్వాతంత్ర్య పోరాట గీతాలను ఆలపిస్తూ నాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి పరిచయం చేశారు. వయసు మీదపడినా దేశభక్తి భావం చెక్కుచెదరకుండా ఆయన ఆలపించిన గీతాలు కార్యక్రమంలో పాల్గొన్న వారిని కదిలించాయి.ఈ సందర్భంగా కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు పాలనలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందాయని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రాధాన్యత లభిస్తోందని తెలిపారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు రానున్న రోజుల్లో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యలపై మరింత చురుగ్గా ముందుకు సాగేందుకు సర్వం సిద్ధమవుతోందని కూరపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. టిడిపి నేతలు కొండబాల కర్ణాకర్, వడ్డేం విజయ్, వనమా వాసు, గుత్తా సీతయ్య, మల్లెంపాటి అప్పారావు, పెనుగొండ ఉపేందర్, మీగడ రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, ప్యారిస్ వెంకన్న, గుండెపిన్ని నాగేశ్వరరావు, నల్లమల శ్రీను, పొదిలి శ్రీను, చుండూరు రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, మందపల్లి రజిని, తాడిశెట్టి స్వాతి, పావని, లావణ్య, నాగార్జున, శ్రీనివాస్, పాలడుగు కృష్ణ ప్రసాద్, చింతనిప్పు నాగేశ్వరరావు, కందిబండ నరసింహారావు పాల్గొన్నారు.

# ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వ పరిరక్షణకు పాటుపడాలి

- ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం
- ఎంపీజే జిల్లా కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం కస్బా బజారులోని ఎంపీజే జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా షేక్ ఖాసిం మాట్లాడుతూ... ఐకమత్యం, పరస్పర సహకారంతోనే దేశ ప్రజలు స్వాతంత్ర్యాన్ని సాధించారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా ప్రధాన కార్యదర్శి నాసర్, ట్రెజరర్ అబ్దుల్ హకీమ్, కార్యదర్శి బొగ్గవరపు సతీష్, రఫీ, ఉపాధ్యక్షులు ఎం.డి. రజబ్ అలీ, ఎంపీజే నాయకులు ఇస్మాయిల్, గఫార్, రెహమాన్, సేవా మేనేజర్ రఫీ ,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆవిష్కరించగా..టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. నిరంతరం ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని తెలిపారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో పర్యటిస్తూ.. అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో పలు అంశాలపై ఉభయ జిల్లాల సమస్యలను లేవనెత్తుతూ, కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తూ..కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తున్నారని చెప్పారు. ప్రజలంతా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుందామని ఈ సందర్భంగా.. నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రతిభా రెడ్డి, పట్టాభి, మియా భాయ్, ఇమామ్, గోనె భుజంగ రెడ్డి, ఎనిగళ్ళ నాగేశ్వరరావు, గడ్డం శ్రీకళా రెడ్డి, మాజీద్, గౌస్, ఉమర్, ఉమా గౌడ్, నరసింహారావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు కానుకగా ఆర్టీసీ బస్సు

- హామీని నిలబెట్టుకున్న ఆర్టీసీ అధికారులు
- మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ కృతజ్ఞతలు



**కల్లూరు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పంద్రాగస్టు కానుకగా కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి మధిర డిపో నుండి ఆర్టీసీ బస్సును శనివారం పంపారు. ఇటీవల కల్లూరులో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎర్రబోయినపల్లి గ్రామానికి బస్సు అవసరత గురించి ఒక బాలుడు విన్నవించగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ లు బస్సును నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సూచనతో మధిర డిపో మేనేజర్ దేవరాజ్ పంద్రాగస్టున చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఒక ఆర్టీసీ బస్సును ఎర్ర బోయినపల్లి గ్రామం మీదుగా కల్లూరు కు నడిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన గ్రామస్తులు వారి గ్రామానికి బస్సు రావడంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు బస్సుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ బస్సు వచ్చే సమయాలలో ఆటోలను ఎవరు కూడా ఆశ్రయించవద్దని ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు. గ్రామానికి బస్సు రావడం పట్ల మంత్రి పొంగిలేటికి, శాసన సభ్యురాలు డాక్టర్ మట్టరాగమయి దయానంద్ కు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ సరిరాం కు, డిపో మేనేజర్ దేవరాజ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ దేవరాజ్ ను దృశ్యాలు వద్ద ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ దొడ్డపునేని శ్రీనివాసరావు, మాజీ ఎంఈఓ కాకర్ల రంగారావు, నల్లగట్ల పుల్లయ్య, గూడ జోజి, రేపాకుల రామకృష్ణ, బీరవల్లి రవి, కొడవటి అంజయ్య, దొడ్డపునేని శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, మేకల వీరస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భావి భారతానికి జర్నలిస్టులు మార్గదర్శకులు కావాలి

### స్వేచ్ఛా భారత నిర్మాణంలో
### పాత్రికేయుల బాధ్యత మరింత కీలకం
### అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య వేడుకలు
### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎందరో అమరవీరుల త్యాగాలు, పోరాటాలు, నిరంతర ఉద్యమాల ఫలితంగా దేశానికి లభించిన స్వాతంత్ర్య స్ఫూర్తిని భవితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం అనేది కేవలం పాలకుల మార్పు కాదని, ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవంతో జీవించే హక్కును అందించిన మహత్తర ప్రజాస్వామ్య విలువ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య భారతాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ ప్రాణవాయువు అని పేర్కొంటూ, సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజల గొంతుకను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడం, ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యతలని అన్నారు. ప్రభుత్వంప్రజలకు మధ్య వారధిగా, ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా జర్నలిస్టులు తమ పాత్రను మరింత బాధ్యతాయుతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, వివక్ష, పేదలుబలహీనవర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. అదే సమయంలో వార్తల సేకరణ, ప్రచురణలో వాస్తవ నిర్ధారణ, నిష్పక్షపాత వైఖరి, సామాజిక బాధ్యత, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటం అవసరం అని సయ్యద్ ఖదీర్ అన్నారు. ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. దేశంలో స్వేచ్ఛ హరింపు తీవ్రతరం కావడంతోనే



జెన్.జీ ఉద్యమాలు తలెత్తుతున్నాయన్నారు. ఈ స్ఫూర్తితో పత్రికా స్వేచ్ఛ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటంతో పాటు జర్నలిస్టులకు రక్షణ, వృత్తిపరమైన గౌరవం, సంక్షేమం, సామాజిక భద్రత, మెరుగైన పని పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో సమాచార విప్లవం, సోషల్ మీడియా విస్తరణతో జర్నలిజం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. తప్పుడు వార్తలు, నిర్ధారణ లేని సమాచారం, వదంతులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉన్నందున జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిజాన్ని నిర్భయంగా చెప్పడం, వాస్తవాన్ని వక్రీకరించకుండా ప్రజల ముందుంచడం, బలహీనుల పక్షాన నిలవడం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ద్వారా జర్నలిస్టులు సమాజానికి దిశానిర్దేశం చేయాలని కోరారు. భావి భారతాన్ని శాస్త్రీయ, ప్రజాస్వామ్య, లౌకిక, సమానత్వ విలువలతో నిర్మించడంలో జర్నలిస్టులు చైతన్య దీపికలుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. యువతలో దేశభక్తి, రాజ్యాంగ విలువలు, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందించేలా పాత్రికేయ రంగం మరింత నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు. జెండా రెపరెపల మధ్య దేశభక్తి నినాదాలతో ప్రెస్ క్లబ్ ప్రాంగణం మార్మోగగా, స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుతూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య పరిరక్షణకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టిబిజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీఎస్ చక్రవర్తి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, నలుబోలా మధుశ్రీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి మేకపోతుల ఉప్పలయ్య, నగర కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు వీసారపు అంజయ్య, అర్షద్, యూసుఫ్, కొమిరే నాగేశ్వరరావు, శరత్, పవన్ కుమార్, షకీల్, వీరారెడ్డి, కిరణ్, గోపి, తిరుపతిరావు, భవాని, బ్రహ్మం, నాగార్జున తదితర జర్నలిస్టులు, చిన్నారులు పాల్గొన్నారు.

---

## రీజియన్ స్థాయి ఉత్తమ ఉద్యోగులుగా సత్తుపల్లి ఆర్టీసీ టీం

**- రీజినల్ మేనేజర్ చే ఖమ్మంలో ప్రశంస పత్రాలు, నగదు బహుమతి అందజేత**



**సత్తుపల్లి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఖమ్మం రీజియన్ పరిధిలో ఉత్తమ ఉద్యోగులుగా సత్తుపల్లి ఉద్యోగులు నిలిచారు. సత్తుపల్లి డిపో ఉత్తమ ఉద్యోగులకు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరాం నగదు బహుమతి తో పాటు ప్రశంస పత్రాలను శనివారం అందజేశారు. జిల్లాలో అత్యధికంగా స్పెషల్ హైర్ బుకింగ్ చేసి మొదటి స్థానంలో నిలిచిన కిన్నెర ఆనందరావు, డి దేవయ్య హైయెస్ట్ ఇన్సెంటివ్ సెకండ్ ప్లేస్, బి రాంబాబు టీం డ్రైవర్ హైయెస్ట్ ఇన్సెంటివ్ సెకండ్ ప్రైజ్, కే. కృష్ణ బెస్ట్ కే ఎం పి ఎల్ సెకండ్ ప్రైస్, వీరితోపాటు ఆఫీస్ నుండి ఎస్కే మస్తాన్ బి ప్రత్యేక బహుమతిని ఖమ్మం రీజినల్ మేనేజర్ నుండి అందుకున్నారు. సత్తుపల్లి డిపో నుండి ఖమ్మం రీజినల్ స్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై రీజనల్ మేనేజర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉద్యోగులను సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన ఉద్యోగులు కూడా తమ తమ విధులలో ప్రత్యేకతను చాటుకుని సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ తోపాటు తోటి ఉద్యోగులు ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కల్లూరు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ గ్రామర్ స్కూల్, కల్లూరులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ షేక్ జానిమియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు కూడా పాఠశాలకు విచ్చేసి వీక్షించి, కార్యక్రమాలను అభినందించారు. అనంతరం ఐఐటి & నీట్ లో ప్రతిభ కనబరిచిన టాపర్స్‌తోపాటు ఎఫ్ ఏ 1 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు అయ్యూబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా, ఉత్సాహభరితంగా ముగిశాయి.

## ఘనంగా ఏటూరునాగారం ప్రెస్‌క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఏటూరునాగారం, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, అనంతరం జర్నలిస్టులు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అఫ్జల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మరింత బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ప్రెస్ క్లబ్ తరఫున నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా ప్రతినిధులు ముందుండాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకన్న, అలువాల శ్రీనివాస్, జూపాక కృష్ణ, లాలయ్య, బోడ సత్యం, ఎండీ అత్తర్ బాషా, నూతి ప్రణయ్, ఠాగూర్, శ్రీను, రవితేజ తదితర మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు

### బీఆర్ఎస్ కుటుంబంలో పండుగ వాతావరణం
### సండ్రకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**కల్లూరు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కల్లూరు సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, తల్లాడ మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సండ్ర వెంకట వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీగా బయలుదేరి సత్తుపల్లి బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ కేక్ కట్ చేసి సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. **సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు** సండ్ర వెంకట వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులిహోరను పంచిపెట్టారు. అదేవిధంగా కొత్తూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు, ఎన్టీఆర్ కాలనీ మరియు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కూడా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అన్నప్రసాదం అందించారు. **ప్రజలతో మమేకమైన నాయకుడిగా సండ్ర** ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకమై, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన నాయకుడిగా సండ్ర వెంకట వీరయ్య ప్రజల్లో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఆయన నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సండ్ర



వెంకట వీరయ్య ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి లు కట్టా అజయ్ కుమార్, లక్కినేని రఘు, మేకల కృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కోరకొప్పు ప్రసాద్, ఖమ్మంపాటి పుల్లారావు, ఖమ్మంపాటి రమేష్, కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డ శంకరరావు, మోరంపూడి ప్రభాకర్, వీరపనేని బాబీ, షేక్ రఫీ, మల్లూరి అంకంరాజు, ఐదు మండలాల నాయకులు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# మహనీయుల త్యాగాలను మరవొద్దు

### దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి
### హిందూ స్మశాన వాటిక ట్రస్ట్ అధ్యక్షులు రాజేందర్ పటేల్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి త్యాగాలు చేసిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని హిందూ స్మశాన వాటిక ట్రస్ట్ అధ్యక్షులు రాజేందర్ పటేల్ గౌడ్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి సేవలను భవిష్యత్ తరాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాచిగూడ హరాస్‌పెంట్‌లోని హిందూ స్మశాన వాటిక కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రాజేందర్ పటేల్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ పటేల్ గౌడ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా హిందూ స్మశాన వాటికలో మరిన్ని మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించేందుకు ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను మరింత విస్తరించేందుకు భవిష్యత్‌లో కూడా పలు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలు స్వయం



ఉపాధి పొందేలా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న వివిధ వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఉచిత కుట్టు శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు, మగ్గం వర్క్, మెహందీ డిజైన్ తదితర శిక్షణా కార్యక్రమాలను ఆసక్తి ఉన్న మహిళలు వినియోగించుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ అండ్ హెల్త్ సెంటర్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని రాజేందర్ పటేల్ గౌడ్ సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజూ వైద్యులు అందుబాటులో ఉంటారని, అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు మందులను ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ వైద్య సేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సామాజిక, ఆరోగ్య, ఉపాధి సంబంధిత సేవలను అందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దేశ స్వాతంత్ర్య స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, కృష్ణ గౌడ్, సాయి గిరిధర్, మహేందర్, రతన్ విద్యాసాగర్, సత్యనారాయణ, దల్వీర్ సింగ్, నర్సింగ్, లక్ష్మణ్ రావు, రామకృష్ణతో పాటు ట్రస్ట్ సిబ్బంది, ఉద్యోగులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో ఉత్సాహభరితంగా సాగింది.

# 1857 సిపాయిల తిరుగుబాటు ఉద్యమాన్ని ఈతరం విద్యార్థులు తప్పనిసరి చదవాలి

**బిజెపి, సంఘ్ పరివార్ నేతలు, మహనీయుల త్యాగాలను అవమానిస్తున్నారు**

**మతాలు, భాషలు , సంస్కృతులు వేరైనా, భారతీయత అందరినీ ముందుకు నడిపిస్తోంది**

**ముస్లింలే లేకుంటే నేడు బిజెపి, సంఘ్ పరివార్లకు ఉనికే ఉండేది కాదు**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**





**కరీంనగర్, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత జాతీయ ఉద్యమ చరిత్రలో ముస్లిం యోధులు, ముస్లిం వీరవనితల త్యాగాలకు, పోరాటాలకు ప్రాధాన్యతను కనుమరుగు చేయడానికి బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు, రాజకీయ లబ్ది పొందాలని, సమయం దొరికినప్పుడల్లా, హిందూ సోదరుల్లో ముస్లింల పట్ల ద్వేషం నింపడానికి విష ప్రచారానికి దిగుతున్నారని అందుకే ఈ తరం సెక్యులర్ హిందువులు, ముస్లిం విద్యార్థులు 1857నాటి సిపాయిల తిరుగుబాటు చరిత్రను చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులతో కలిసి జాతీయ జెండాను గులాం అహ్మద్ ఆవిష్కరించి, జాతీయ గీతాలాపాన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మన కంటే బలహీనంగా ఉన్న దేశాలతో పోల్చి దేశ వాసులను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. దేశం బాగుపడాలంటే బిజెపినీ గద్దె దించాలని కోరారు. దేశంలో ముస్లింలేకుంటే బిజెపి, సంఘ్ పరివార్ ఉనికే ఉండేది కాదన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి ప్రధాన అస్త్రం కేవలం ముస్లింలేనని చెప్పారు. తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వంలో సెక్యులర్ శక్తులను కూడగట్టుకొని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అలుపెరగని ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ముస్లింల దేశభక్తిని శంకించే వారికి, ఇండియా గేట్ పై ఉన్న ముస్లిం యోధుల పేర్లే సాక్ష్యమన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలు, సంస్కృతులు వేరైనా, భారతీయత మన అందరినీ ముందుకు నడిపిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి హాఫిజ్ యూసుఫ్, కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం, మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు ఆరిఫ్ అహ్మద్, బాబుజానీ, లింగపల్లి శ్రీనివాస్, వాజిద్ అలీఖాన్, నాయకులు ఫసియుద్దీన్ ఖాలీద్, ఎంఏ సలీం, మన్సూర్ తవక్కలి, మాజిద్ ఉస్మాని, అబ్దుల్ గఫ్ఫార్, ఖాజా మజరొద్దీన్, సాజిద్, సురేశ్, గాలి రాజు, మేరాజ్, సుల్తాన్ మిర్జా, ఆఫ్రోజ్ శమ్స్, యాసర్, ఇమ్రాన్, ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమోతి జయరాజు, దయాకర్, సాల్మన్ రాజు, రాజు పాల్, సత్యానందం, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండల వాసులకు గర్వకారణం

**ఉత్తమ సేవలకు ఇద్దరు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు**

**"బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఎంప్లాయ్"గా నేరెళ్ల నాగరాజు, చిల్లా వినోద్**





**మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 15: (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ములుగు జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులను జిల్లా స్థాయిలో ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా మల్లంపల్లి మండలానికి చెందిన ఇద్దరు ఉద్యోగులకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఎంప్లాయ్" అవార్డు కింద ప్రశంసా పత్రాలు అందడం మండల ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క), ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా పోలీస్ శాఖలోని సీసీఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న మల్లంపల్లి మండలానికి చెందిన నేరెళ్ల నాగరాజుకు ప్రశంసా పత్రం అందజేశారు. అదేవిధంగా తాడ్వాయి మండల రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న మల్లంపల్లి మండలానికి చెందిన చిల్లా వినోద్కు కూడా "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఎంప్లాయ్" అవార్డు కింద ప్రశంసా పత్రాన్ని అందించారు. తమకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఈ ఇద్దరు ఉద్యోగులకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావడం వారి సేవలకు దక్కిన గౌరవంగా పలువురు అభివర్ణించారు. ప్రభుత్వ సేవల్లో నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. తమ సేవలకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతతో పనిచేసేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని నేరెళ్ల నాగరాజు, చిల్లా వినోద్ తెలిపారు. మల్లంపల్లి మండలానికి చెందిన ఇద్దరు ఉద్యోగులకు జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలకు గుర్తింపు లభించడంపై మండల ప్రజలు, మిత్రులు, సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. నేరెళ్ల నాగరాజు, చిల్లా వినోద్‌లకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# నేదునూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు..

**విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత!**




**తిమ్మాపూర్ ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం నేదునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (జడ్పీహెచ్ఎస్ ) 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అందజేత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. గత సంవత్సరం 10వ తరగతి చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లక్ష్మీదేవిపల్లె గ్రామ సర్పంచ్ నీలం చంద్రారెడ్డి తన తల్లి, స్వర్గీయ నీలం అన్నవ్వ జ్ఞాపకార్థం గతంలో ఇచ్చిన మాట ప్రకారం నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: కన్నోజు అఖిల (రూ. 5,000), ద్వితీయ బహుమతి: మంద పూజిత (రూ. 3,000),తృతీయ బహుమతి: నోముల హాసిని (రూ. 2,000) విద్యార్థులుఈ నగదు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల అవసరాల కోసం 'బడిగంట' (ఎలక్ట్రికల్ బెల్) కావాలని ప్రధానోపాధ్యాయులు కోరగానే స్పందించిన గొల్లపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, విశ్రాంత ఎయిర్‌లైన్స్ ఉద్యోగి మేడిపల్లి జనార్ధన్ రెడ్డి తరఫున బూట్ల శ్రీనివాస్ ఆ పరికరాన్ని పాఠశాలకు అందజేశారు. సకాలంలో సహాయం అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో నేదునూరు గ్రామ సర్పంచ్ కనకం లక్ష్మీ కొమురయ్య, నేదునూరు గ్రామ ఉపసర్పంచ్ పొందుర్తి రాజవ్వ, లక్ష్మీదేవిపల్లె గ్రామ ఉపసర్పంచ్ నీలం జగపతి రెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల చైర్మన్ మంగ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, ఆయమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గొల్లపల్లి, లక్ష్మీదేవిపల్లె, నేదునూర్ గ్రామాలకు చెందిన ప్రజలు, యువకులు పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి: మహమ్మద్ తాజోద్దీన్..




**కరీంనగర్, ఆగస్టు 15(పీసీడబ్లూ న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని 61వ డివిజన్ కశ్మీర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు. 61వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ కలీమొద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు అనేక మంది మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభభాయ్ పటేల్‌తో పాటు మౌలానా అబుల్ కలాం ఆజాద్, టిప్పు సుల్తాన్, అష్ఫాఖుల్లా ఖాన్, ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్, బేగం హజ్రత్ మహల్ తదితరులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం సమాజానికి చెందిన అనేక మంది ఉలమాలు, మత పెద్దలు, నాయకులు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. బ్రిటిష్ పాలకుల అణచివేతకు లొంగకుండా దేశ స్వాతంత్ర్యం కోసం చివరి క్షణం వరకు పోరాడిన వారే నిజమైన అమరవీరులని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించకుండా అన్ని వర్గాల సమరయోధుల త్యాగాలను సమానంగా గుర్తించాలని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ ఐక్యత, లౌకిక విలువలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో కుల, మతాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని, భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నాయకులు, 61వ డివిజన్ పార్టీ నాయకులు నేహాల్ అహ్మద్, ఎండీ చాంద్, సాజిద్ భాయ్, సయ్యద్ కరీం, ఫెరోజ్, రాజ్‌కుమార్, అబ్దుల్ బారీ, ఎండీ బషీర్, షెబానా, మహమ్మద్ హనీఫ్, జమీలొద్దీన్, ఎండీ అజీం, ముజాహిద్, అజీమ్, అబ్దుల్ రహేమాన్, అఫ్జల్, నవీజ్, బదర్ భాయ్, హఫీజ్, జాకీర్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలు



**కల్లూరు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు మెయిన్ రోడ్ నందు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కల్లూరు మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి, పులిహోరను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి పండ్లు పంపిణీ చేశారు. సండ్ర వెంకటవీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, మేకల కృష్ణ, లక్కినేని రఘు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, యూత్ మండల అధ్యక్షులు, ప్రతాప్ ల్యాబ్ అధినేత, కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు, రమేష్, సీహెచ్ కిరణ్, కౌన్సిలర్లు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్**




**మల్లంపల్లి మండల ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మల్లంపల్లి మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. వేడుకల్లో చిన్నారులు త్రివర్ణ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దేశభక్తి గీతాలు ఆలపిస్తూ జాతీయ పతాకానికి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బైకాని మహేందర్ యాదవ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధి, సమైక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగ వెంకన్న, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ కత్తి హరీష్ గౌడ్, మల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు బండి బాబు, కొండ యుగేందర్, జనరల్ సెక్రటరీ ఎండిగ రాజు, మండల కార్యదర్శి పోతరాజు సంపత్, గొట్టేముక్కల నరేష్ శర్మ, పోతరాజు రమేష్, గుంటుక సురేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆశ అవార్డు అందుకున్న రబియా బేగం..



**రామడుగు, ఆగస్టు 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని దత్తోజీపేట గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త రబియా బేగం ఉత్తమ ఆశా కార్యకర్త అవార్డుకు ఎంపికయ్యారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) రాజగోపాల్ ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో, ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించడంలో రబియా బేగం చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఉత్తమ ఆశా కార్యకర్తగా గుర్తింపు పొందిన రబియా బేగంను గ్రామస్థులు, సహచరులు అభినందించారు.

# వాసవిక్లబ్ పులిపాటినగర్‌లో జాతీయజెండా రెపరెపలు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వాసవిక్లబ్ పులిపాటినగర్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఖమ్మం నగరంలోని వాసవిక్లబ్ పులిపాటినగర్ లో శనివారం వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్, ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యదర్శి కడవెండి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి రెపరెపలాడించారు. అనంతరం సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కడవెండి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, స్వేచ్ఛ సమానత్వం, సౌభాతృత్వంతో ప్రజలు సంతోషంగా ఉంటున్నారని, అందుకే ఆ మహనీయుల ఆశయాలను భవిష్యత్తు తరాల వారికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్నారు. వాసవిక్లబ్ పులిపాటినగర్ లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా, సంతోషంగా జరుగుతున్నాయంటే వాసవిక్లబ్ సభ్యుల ఐక్యమత్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తేలుకుంట్ల ధనంజయరావు, వాసవిక్లబ్ పులిపాటినగర ప్రెసిడెంట్ కొదమూరి భద్రయ్య, సెక్రటరీ సిద్ధంశెట్టి శ్రీకాంత్, వాసవిక్లబ్ శివాలయం ప్రెసిడెంట్ మారమల రామకృష్ణ, సెక్రెటరీ సుగ్గల శ్రీహర్రావు, కోశాధికారి గోపాలకృష్ణ, జోనల్ చైర్మన్ బూర్లె పుల్లారావు, వందనపు పాండు, మహిళా సభ్యులు సుగ్గల నాగమణి, కొదమూరి లక్ష్మి, సిద్ధంశెట్టి సంతోషిని తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి పబ్లిసిటీపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

**ములుగు జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం.. ప్రచార ఆర్భాటాలకే ప్రాధాన్యత**

**కేసీఆర్ హయాంలోనే ములుగు ప్రత్యేక జిల్లా, కలెక్టరేట్, మెడికల్ కాలేజీకి నిధులు**

**కలెక్టరేట్ పనులు పూర్తి చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. చిన్న పనులకు భారీ ప్రారంభోత్సవాలా?**

**దేవాదుల ఆరు మోటార్లు నడపలేని ప్రభుత్వం అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరం**

**ములుగు గడ్డపై మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం: కాకులమర్రి లక్ష్మణ్ బాబు**




**ములుగు జిల్లా, మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 15:(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారం, ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధిపై ఉన్న శ్రద్ధ కంటే ప్రచార ఆర్భాటాలు, పబ్లిసిటీపై ఎక్కువగా ఉందని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే శాశ్వత అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా, పూర్తయిన లేదా చిన్నచిన్న పనులకు సైతం భారీగా ప్రచారం చేసుకుంటూ కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. శనివారం ములుగులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ బాబు మాట్లాడారు. ములుగు జిల్లా అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ఆయన అన్నారు. **కేసీఆర్ హయాంలోనే ములుగుకు ప్రత్యేక జిల్లా** 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయినప్పటికీ, ములుగు ప్రాంత ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ములుగును ప్రత్యేక జిల్లాగా ప్రకటించారని లక్ష్మణ్ బాబు గుర్తుచేశారు. మారుమూల ప్రాంతమైన ములుగును జిల్లా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ.63.50 కోట్ల నిధులు మంజూరు చేసి కలెక్టరేట్ భవనం, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి వంటి కీలక సంస్థలకు బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ములుగు కలెక్టరేట్ భవనానికి సంబంధించిన పునాదులు, పిల్లర్లు, స్లాబ్‌ల వంటి అత్యంత కష్టమైన నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా మిగిలిన నిర్మాణ పనులు, ఫినిషింగ్ పనులను పూర్తి చేయలేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. **చిన్న పనులకు భారీ ప్రచారమా?** ప్రజలకు ఉపయోగపడే పనులను వేగంగా పూర్తి చేయాల్సిన ప్రభుత్వం, చిన్నచిన్న పనులను సైతం సంవత్సరాల తరబడి ఆలస్యం చేస్తోందని లక్ష్మణ్ బాబు ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రిని తీసుకొచ్చి ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు నిర్వహిస్తూ పబ్లిసిటీ పొందేందుకు ప్రయత్నిస్తోందని ఎద్దేవా చేశారు. ఎక్కడో నిర్మించిన జాతీయ రహదారులకు ములుగు గట్టమ్మ వద్ద పైలాన్లు ఏర్పాటు చేసి ప్రచారం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, తాగునీరు, సాగునీరు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల వంటి మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. **మంత్రి సీతక్క షో పుటప్‌లు పక్కన పెట్టాలి**స్థానిక మంత్రి సీతక్క షో పుటప్‌లు, ప్రచార ఆర్భాటాలను పక్కనపెట్టి ములుగు జిల్లా ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని లక్ష్మణ్ బాబు సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం గతంలో నిర్మించిన దేవాదుల ప్రాజెక్టులోని ఆరు మోటార్లను సక్రమంగా నడిపించడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. సాగునీరు, తాగునీరు, రైతుల సమస్యలు పరిష్కరించకుండా ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. **ప్రజలు అన్నీ గమనిస్తున్నారు**కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేయకుండా పబ్లిసిటీతో కాలం వెళ్లదీస్తోందని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని లక్ష్మణ్ బాబు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి పనులు చేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజలకు సేవ చేసిన నాయకుడిని స్మరించుకోవడాన్ని కూడా అడ్డుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. **మళ్లీ ములుగులో బీఆర్ఎస్ జెండా**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని లక్ష్మణ్ బాబు అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ములుగు గడ్డపై మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. **బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం**ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మణ్ బాబు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెం శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ, భూక్య జంపన్న, వెంకన్న, ఎండి వలీ బాబా, కర్ర రవీందర్, విజయ్, రఘురాం, కోకిల మహేష్, ఎస్.కె. కురుబాని, చీదర సంతోష్, ఆకుల మల్లేష్, మహమ్మద్ పాషా, మహమ్మద్ చోటు, మొర్రి రాజు యాదవ్, బావగారి లింబాద్రి శర్మ, కుక్కల సంపత్, బతోజు ద్రోణాచారి, చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంద కొమ్మలు, కందువుల సాంబయ్య, విజయ పాల్ రెడ్డి, రాజమౌళి, వేములపల్లి అశోక్, చాంద్ పాషా, బానోత్ సోముల, పాడియా సుమన్, గాయం ఇంద్రారెడ్డి, ఓరుగంటి ప్రవీణ్, దొంతి రాంరెడ్డి, రామల్, రమేష్, వీరు నాయక్, రవి, గున్నాల యాకూబ్ రెడ్డి, తిరుప, అనిల్, రూప్ సింగ్, పొర్ల ఐలయ్య, పొర్ల రాజ్ కుమార్, సంపత్, మధ్య వేణి ప్రభాకర్, సోమ్లా, బొమ్మర వేణు కుమార్, సోమయ్య, ఉదయ్, వరికోల్ కుమారస్వామి, కనుకుంట్ల రమేష్ తదితర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## అభివృద్ధి పనులకు ప్రాధాన్యం: సర్పంచ్ కటకం తిరుపతి



**గన్నేరువరం, ఆగస్టు 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గన్నేరువరం మండలంలోని యాస్వాడ గ్రామంలో జాతీయ జెండాను గ్రామ సర్పంచ్, గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కటకం తిరుపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటకం తిరుపతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో అర్హులైన వారికి ఆసరా పింఛన్లు, ఒంటరి మహిళలకు పింఛన్లు మంజూరు చేయించామని, కొత్త రేషన్ కార్డుల కోసం చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మామిడిపల్లి అంజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గువ్వల సత్యం, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజు పంద్రాగస్టు స్వాతంత్ర్య వేడుకలను కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలు, 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ.. ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభ్యున్నతి కోసం, భవిష్యత్తు తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉండి ముందుకు కొనసాగాలని తెలిపారు. . 'వికసిత్ భారత్' లక్ష్యంగా దేశం ముందుకెళ్తోందని, ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ జి. రమేష్, మాజీ ఎమ్మెల్యే శోభక్క, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు , 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేశ్, ఉప్పర పల్లి శ్రీనివాస్ , కార్పొరేటర్లు, బిజెపి రాష్ట్ర ,జిల్లా నాయకులు కార్యకర్తలు ,వివిధ మోర్చా బాధ్యులు, మండల, నగర జోన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వనమహోత్సవంలో భాగంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో మొక్కలు నాటిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 7వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మినీ ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన వనమహోత్సవ బ్లాక్ ప్లాంటేషన్ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి పౌరుడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నగరాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మొక్కలు నాటడం జరిగిందని, నాటిన ప్రతి మొక్కను పరిరక్షించినప్పుడే వనమహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడడంతో పాటు నగర ప్రజల్లో పచ్చదనం పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ సువార్త, స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, కాలనీ వాసులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డా. మేడిపల్లి సత్యం**

**కరీంనగర్, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సాధించుకొని 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ సందర్భంగా దేశ ప్రజలకు ముఖ్యంగా జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనాడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఈ దేశం నుండి తరిమికొట్టడంలో నాటి జాతీయ ఉద్యమంలో మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతోమంది అమరవీరుల త్యాగాల వల్లనే నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని గుర్తు చేశారు. స్వాతంత్రం అనంతరం నాటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ దివ్య దృష్టితో ఈ దేశాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టారని తెలిపారు. బాక్రా నంగల్, నాగార్జునసాగర్ వంటి భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి, అనేక పరిశ్రమలను స్థాపించి దేశాన్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు. నేడు ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలవడానికి నాటి కాంగ్రెస్ పాలకుల దూరదృష్టే కారణమని అన్నారు. ఈ సందర్భంగా అలాంటి మహా నాయకులను, స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని డా. మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, గ్రంథాల చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, ఉప్పుల అంజని ప్రసాద్, ఎండి తాజ్, వెన్న రాజ మల్లయ్య, గడ్డం విలాస్ రెడ్డి వెన్నం రజిత రెడ్డి, కర్ర రాజశేఖర్,,ముస్తాక్ అహ్మద్, జువ్వాడి అమరేందర్ రావు, చర్ల పద్మ, గంట శ్రీనివాస్, మునిగంటి అనిల్, మాదాసు శ్రీనివాస్, పొన్నం మధు, నెల్లి నరేష్,ఆసిఫ్, రామిడి తిరుపతి రెడ్డి, రంగనాయక్, బత్తిని చంద్రయ్య గౌడ్, తిరుపతి, పెద్దపల్లి రవీందర్, నిమ్మల అంజయ్య గౌడ్, దావు సంపత్ రెడ్డి, అజయ్, మెతుకు కాంతయ్య, కూన దామోదర్, ఈశ్వరి, జూపాక సుదర్శన్, అందే శంకర్, మేకల నరసయ్య, వసీం, మాజీద్ అలీ ఖాన్, నూనె గోపాల్ రెడ్డి, కుర్ర పోచయ్య,తోట అంజయ్య, ఫహద్, సిరిపురం నాగప్రసాద్, పెంటశేఖర్, పురుమల్ల మనోహర్, మాలోతు మహాలక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.





## సుడా క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ..

**కరీంనగర్, ఆగస్టు 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, సుడా సిబ్బంది, తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

## చంద్రుపట్లలో ఘనంగా సండ్ర జన్మదిన వేడుకలు

**కల్లూరు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా సర్పంచ్ కాటమనే విజయలక్ష్మి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భాస్కర రావు, మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్ సండ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయ జీవితంలో ఇంకా అభివృద్ధి చెంది ప్రజలకు సేవ చేయలేని కోరారు. ఉప సర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ, గ్రామ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# తొలిసారి మేయర్ హోదాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కొలగాని శ్రీనివాస్

**మేయర్ క్యాంపు కార్యాలయం, నగరపాలక సంస్థలో జాతీయ పతాకావిష్కరణ**

**పరేడ్ గ్రౌండ్ అధికారిక వేడుకల్లో పాల్గొన్న నగర ప్రథమ పౌరుడు**

**వికసిత భారత్ ఏ2047 లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి మేయర్**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగర మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా నగర ప్రథమ పౌరుడి హోదాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. శనివారం ఉదయం మేయర్ క్యాంపు కార్యాలయం మరియు కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన, అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకు మేయర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేయర్ కొలగాని శ్రీనివాస్, జాతీయ గీతాలాపన అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి త్యాగాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉదయం 8:30 గంటలకు కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నగర ప్రథమ పౌరుడిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత భారత్'గా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "వికసిత భారత్ ఏ2047 లక్ష్యం కేవలం ప్రభుత్వాల లక్ష్యం మాత్రమే కాదు; ప్రతి పౌరుడి సంకల్పం కావాలి. దేశ అభివృద్ధిలో నగరాలు కీలక పాత్ర పోషిస్తాయి. పరిశుభ్రత, మౌలిక వసతులు, ఆధునిక పట్టణాభివృద్ధి, ప్రజా సంక్షేమ రంగాల్లో కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని మేయర్ స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుంచుకుంటూ దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు కరీంనగర్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. జాతీయ పతాకానికి గౌరవ వందనం చేసి, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వాములయ్యారు. మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నగర ప్రథమ పౌరుడి హోదాలో జరుపుకోవడం తనకు ప్రత్యేకమైన, చిరస్మరణీయమైన సందర్భంగా భావిస్తున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**● జెండా ఆవిష్కరించిన కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య..**



**కరీంనగర్ ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరు శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం 80 ఏళ్ల స్వాతంత్ర ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలను మరువలేమన్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని ఈ వేదికగా ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కాలనీ అసోసియేషన్ బాధ్యులు సల్ల రాజయ్య, సిరిపురం శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ఐతం మహేష్, ముత్యాల శంకర్ శర్మ , నరాల ప్రవీణ్, మృత్యుంజయం , చిందం మనోహర్ , శోభ, బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి**

**బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**



**హుజురాబాద్ ఆగస్టు 15(పిసి డబ్ల్యూ న్యూస్):** బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్థానిక డీసీఎంఎస్ కాంప్లెక్స్ వద్ద ఘనంగా నిర్వహించి, జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివన్నారు. మనం ఈరోజు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నాము అంటే దానికి కారణం స్వాతంత్ర్య సమరయోధులని వారిని ఈ సందర్భంగా స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఫ్రీడమ్ ఫైటర్స్ దేశానికి గర్వకారణం లాంటి వారన్నారు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అభివృద్ధిలో ఈ దేశం పరుగులు పెడుతుందని, ప్రతి పౌరుడు ప్రధానికి అండగా నిలబడాలని కోరారు. ఈ కకార్యక్రమంలోబిజెపి జిల్లా , పట్టణ పదాధికారులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, వివిధ మోర్చా నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ జీవులం**

**టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**



**ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు15 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లౌకికవాద ప్రజాస్వామ్య సమ సమాజా నిర్మాణం కోసం ఆనాటి మహనీయులు చేసిన త్యాగాల ఫలితాలుగానే నేడు స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ..స్వాతంత్ర్య కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్యన్నీ సాధించాలని, వారు చేసిన త్యాగాలు బావితరాలకు మార్గదర్శకమని అన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చు అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రెడ్డి, ఉపాధ్యక్షులు పానకాలరావు,రేపాక యాదగిరి, మూల జీవన్ రెడ్డి, నాయకులు తిరుపతిరావు,ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పులి శ్రీను, రోసి రెడ్డి, నాగ శేఖర్, బోనగిరి యాదగిరి, మోహన్, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీను, రోజా, కిరణ్మయి, మాధవి, బత్తుల శంకర్, రవీందర్, రవి, మంద వెంకటేశ్వర్లు, లింగయ్య, పెంటి వెంకటేశ్వర్లు,రేగళ్ల లక్ష్మణ్ కొండలరావు, రాంబాబు, సాంబశివరావు, రమేష్, బోడ పట్ల సతీష్, బిక్షం, పాషా, పాల్గొన్నారు.

# కరీంనగర్ బుట్టి రాజారాం కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన కటకం లోకేష్...**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 15 (పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని బుట్టి రాజారామ్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానీయులు, పోరాట యోధుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, నూతన ఆవిష్కరణలు, విద్య ఉపాధి రంగాల్లో రాణిస్తూ దేశాభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని, వికసిత్ భారత్ లక్ష్యాన్ని అనుగుణంగా ముందు కొనసాగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన స్వేచ్ఛను కాపాడుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు.

# విధి నిర్వహణలో విశిష్ట సేవలకు శ్రీరాముల రాములకు 'ఉత్తమ పోలీస్' పురస్కారం

**స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత**

**హనుమకొండ ప్రతినిధి,ఆగస్టు15 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి అధికారిక వేడుకల్లో పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన శ్రీరాముల రాములకు 'ఉత్తమ పోలీస్' పురస్కారం ప్రదానం చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీరాముల రాములు విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజలకు సేవ చేయడంలో ప్రదర్శించిన అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. పోలీస్ శాఖకు ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అధికారులు కొనియాడారు. అవార్డు స్వీకరించిన అనంతరం శ్రీరాముల రాములు మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు, సహచర పోలీసు సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భవిష్యత్తులోనూ మరింత నిబద్ధతతో సేవలందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాముల రాములను మిత్రులు, సహచరులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు అభినందించారు. గురుమిళ్ల రాజు, పులుకుర్తి (కొత్త) రాజేందర్, రొంటాల (రేల) కుమార్, స్టాలిన్, మధు, ప్రకాష్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ అవార్డు పోలీస్ శాఖలో ఆయన అంకితభావానికి దక్కిన గౌరవప్రదమైన గుర్తింపని పేర్కొన్నారు. అలాగే యువ పోలీసు సిబ్బందికి ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.




# కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక ఇండియన్ పోలీస్ మెడల్



**కరీంనగర్,ఆగస్టు15(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది. పోలీసు శాఖలో ఆయన అందించిన విశిష్ట సేవలు, విధి నిర్వహణలో కనబరిచిన ప్రతిభను గుర్తిస్తూ ఈ పతకాన్ని అందజేశారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీఐ నిరంజన్ రెడ్డి ఇండియన్ పోలీస్ మెడల్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పోలీసు అధికారులు, సహచర సిబ్బంది, మిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు శ్రేయోభిలా షులు అభినందించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు సీఐ నిరంజన్ రెడ్డి చేస్తున్న సేవలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఆయన సేవలు మరింత మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న సందర్భంగా సీఐ ఏ. నిరంజన్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని మిత్రులు, సహచరులు ఆకాంక్షించారు.

# బెస్ట్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ మనోజ్ రెడ్డికి అవార్డు

**వైద్య సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం**




**హైదరాబాద్, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ జిల్లా బెస్ట్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ మనోజ్ రెడ్డి అవార్డును అందుకున్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. డాక్టర్ మనోజ్ రెడ్డి ప్రస్తుతం ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వైద్య రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, ప్రజలకు అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఇప్పటివరకు డాక్టర్ మనోజ్ రెడ్డి ఏడు అవార్డులను అందుకున్నారు. ఇందులో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా బెస్ట్ మెడికల్ ఆఫీసర్‌గా మూడు సార్లు అవార్డులు అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా తోటి వైద్యులు, వైద్య సిబ్బంది డాక్టర్ మనోజ్ రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఆయన అందిస్తున్న వైద్య సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ఏపీఎంకు ప్రశంస పత్రం అందజేత



**కురవి ఆగస్టు15(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని గాయత్రి మండల సమైక్య కార్యాలయంలో విధి నిర్వహణలో చురుకుగా పనిచేస్తున్న ఏపీఎం అధికారి ప్రభుత్వం అందిస్తున్న రుణాలు గాయత్రి మండల సమైక్యలో మహిళలకు అందిస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలను మహిళా మండలి ద్వారా అవగాహన కల్పించడంలో తన పూర్తి సహాయ సహకారాలు విధులను నిర్వర్తిస్తున్న అధికారి కె దుర్గారావు కు 80 వ,స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్,కలెక్టర్,ఎస్పీ ల సమక్షంలో ప్రశంసనీయ సేవలు గుర్తుగా ప్రశంస పత్రం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ..ప్రశంస పత్రం స్వతంత్ర దినోత్సవం రోజున దక్కినందుకు డోర్నకల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని మతాలు ఐక్యంగా ఉంటేనే దేశం సస్యశ్యామలం



**హైదరాబాద్, ఆగస్టు15(పి.సి.డబ్ల్యూ న్యూస్):** అన్ని మతాల ప్రజలు ఐక్యంగా, శాంతియుతంగా జీవించినప్పుడే దేశం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సెంట్రల్ పీస్ కమిటీ ఆధ్వర్యంలో బర్కత్‌పురాలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు ఎస్. నారాయణ రెడ్డితో కలిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ శ్యామ్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి మత సామరస్యం, శాంతి, ఐక్యత ఎంతో అవసరమని అన్నారు. ప్రజలంతా పరస్పరం గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హస్రీద్ ముజాఫర్, మోయిస్, శ్రీ కిషన్ శర్మ, బసంత్ కౌర్ తో పాటు వివిధ జోన్లకు చెందిన సెంట్రల్ పీస్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ర్యాలీలో జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ దేశభక్తి నినాదాలు చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 15 : (పీసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన అజ్మీర రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, శనివారం ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు, మల్లంపల్లి మండల పార్టీ నాయకులు, శ్రీనగర్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను మరవొద్దు: మల్లేష్ కురుమ

### దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి



**ఉప్పల్ ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి త్యాగాలు చేసిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మల్లేష్ కురుమ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి సేవలను భవిష్యత్ తరాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఏఐవిఎఫ్ మహిళా వింగ్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ నమోజు నాగలక్ష్మి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దేశ స్వాతంత్ర్య స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్, గిరి ,చందు ,టిల్లు, కృష్ణ, మహేష్ ,చోటు ,వెంకట్, ప్రవీణ్, రమేష్ ,అర్జున్, మల్లికార్జున్ ,అభిలాష్, వెంకట్, శివ, శ్రీశైలం ,శ్రీనివాస్, కొమురయ్య, యాదగిరి, ముత్యాలు, పాక రేణుక, సరిత, లతా ,మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో ఉత్సాహభరితంగా సాగింది.

## చెన్నూరు గ్రామంలో ఘనంగా సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలేపు రామరావు



**కల్లూరు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను చెన్నూరు గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలేపు రామారావు ఘనంగా నిర్వహించారు. సుమారు వందలాది మంది కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు సండ్ర వెంకటవీరయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన వారికి స్వీట్స్ పంపిణీ చేశారు. వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీనుగు శ్రీనివాసరావు , బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతలపాటి చెన్నారావు, వార్డ్ నంబర్ లు , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సండ్ర వెంకటవీరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి



**హైదరాబాద్, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అవంతి కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి, సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. బర్కత్‌పురలోని అవంతి కళాశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎంతోమంది మహనీయుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తిని అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తరఫున బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. విజేతలను కళాశాల ప్రిన్సిపల్, యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ (హెచ్ఆర్) డాక్టర్ జయప్రద, కార్యదర్శి సాయిరాం, హెచ్ఓడీ వేణుగోపాల్‌తో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ భావాన్ని చాటుతూ విద్యార్థులు ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


### నాచారం పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

### న్యూ అంబేద్కర్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో మరో కార్యక్రమం

### ముఖ్య అతిథిగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్

### గౌరవ అతిథులుగా కొరపాక అంజి మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ ఇడపాక సురేష్





**ఉప్పల్, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాచారం ప్రాంతంలోని నాచారం పెయింటర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అలాగే న్యూ అంబేద్కర్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు కార్యక్రమాల్లోనూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మేడల మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. యువత విద్యతో పాటు దేశ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని, ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.న్యూ అంబేద్కర్ నగర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు లభించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.నాచారం పెయింటర్ యూనియన్ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త, దళిత రత్న అవార్డు గ్రహీత ఇడపాక సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం మనకు కల్పించిన హక్కులను బాధ్యతగా వినియోగించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.నాచారం పెయింటర్ యూనియన్ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మణ్, చింత మధు, వేర్పుల సుమన్, నర్సింగ్, మందుల మల్లేష్, మోతె సురేష్ ఎమ్మార్పీఎస్ నాచారం నాయకులు బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు. న్యూ అంబేద్కర్ నగర్ కార్యక్రమంలో నజీర్ పాషా, నాచారం పెయింటర్ యూనియన్ నాయకులు చింత మధు, వేర్పుల సుమన్, ఎమ్మార్పీఎస్ నాచారం నాయకులు బొడ్డు శివ, నాచారం ఆటో యూనియన్ నాయకులు తాటికాయల కుమార్, శాంతం రమేష్, రవి, బిక్షపతి మరియు న్యూ అంబేద్కర్ నగర్, నాచారం ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## చిలుకోయలపాడులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగెం లక్ష్మినారాయణ



**సీరోల్, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిలుక్కోయాలపాడు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగెం లక్ష్మినారాయణ హాజరై స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.చిలుకోయలపాడు: గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలోని ప్రధాన వీధులు జాతీయ జెండాలతో, పూలతో అలంకరించబడి దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అలాగే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను గుర్తు చేస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగెం లక్ష్మినారాయణ హాజరై స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామాభివృద్ధి, విద్యా ప్రాధాన్యత, యువతలో దేశభక్తి భావన పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, విద్యా సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల సమత –సైదులు వార్డు మెంబర్ సభ్యులు, గ్రామ కార్యదర్శి నాగయ్య, గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, డ్వాక్రా వివోలు ,సిఏలు, గ్రామ సిబ్బంది,విద్యార్థులు, యువత, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## స్టేట్ టాపర్‌కి నగదు ప్రోత్సాహం: సర్పంచ్ మహమ్మద్ మొహీజ్

**రామడుగు, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మోడల్ స్కూల్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రామడుగు సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ఇటీవల ఇంటర్ ప్రథమ సంవత్సరం రిజల్ట్స్ లో రాష్ట్ర టాపర్గా నిలిచిన రామడుగు గ్రామానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థినీ కడారి రిష్మితకి సర్పంచ్ తన స్వంత ఖర్చులతో కడారి రిష్మీత కు 5వేల రూపాయల నగదును అందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రిష్మిత లాగా మిగతా విద్యార్థులందరూ కూడా కష్టపడి చదివి ర్యాంకులు సాధించి స్కూల్ కి, తల్లి తండ్రులకు ,గ్రామానికి పేరు ప్రతిష్ఠతలు తీసుకువచ్చి మంచి భవిష్యత్తును సాధించాలని సందేశమిచ్చారు.అలాగే విద్యార్థుల భవిష్యత్తుకు ఒక యువ సర్పంచ్ గా నేను ఎల్లపుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ గారితో పాటు ఉపసర్పంచ్ పెందోట రాజు మరియు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ మరియు పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, ఎండి ఆరీఫ్,కర్నె శ్రీలత – శ్రీనివాస్,నీలం అరుణ – లక్ష్మణ్,కారుపాకల నరేష్, మ్యాదారం అర్చన – అనిల్,సిరికొండ పల్లవి – సాయితేజ్,రాగం స్వప్న – రవి,సామంతుల సుజాత – తిరుపతి,చంద అనిల్,మామిడి శ్రవణ్,మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం మరియు గ్రామస్తులు యామ రాజనర్సు,మాడిషెట్టి శ్రీనివాస్, ఎడవెల్లి కనకయ్య ,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# మున్సిపాలిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- అభివృద్ధిలో కల్లూరును అగ్రగామిగా నిలుపుదాం
- మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్





**కల్లూరు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** :కల్లూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజల సహాయ సహకారాలతో కల్లూరు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో అభివృద్ధి మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తితో కల్లూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ కల్లూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే గొప్ప స్థానానికి చేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు పెడకంటి రామకృష్ణ, ఉబ్బన రాంబాబు, భూక్యా రాంబాయి, యాస నాగమణి శ్రీకాంత్, సయ్యద్ రేష్మ ఇంతియాజ్, పెద్దబోయిన లక్ష్మీనరసింహారావు, కిష్టంశెట్టి లక్ష్మీ ఏడుకొండలు, ఎండి ఇస్మాయిల్, దాసరి సుధారాణి, గుండ్ల పుల్లారావు, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకు 'మోదుగు' కు ఘన సత్కారం

**విధి నిర్వహణలో నిబద్ధతకు**
**ప్రభుత్వ ప్రశంసా పత్రం**
**సహ ఉద్యోగులతో సత్సంబంధాలు..**
**సేవాభావానికి గుర్తింపుగా అవార్డు**





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** : విధి నిర్వహణలో నిబద్ధత.. బాధ్యతల్లో పారదర్శకత.. సహ ఉద్యోగులతో స్నేహపూర్వక సమన్వయం.. ఇవన్నీ కలగలిసినప్పుడే ఉత్తమ సేవలకు తగిన గుర్తింపు లభిస్తుంది. అలాంటి సేవాభావానికి ప్రతీకగా మోదుగు వేలాద్రి ఉత్తమ సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఎంపికై ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా జిల్లా ఖజానా కార్యాలయం, ఖమ్మం పరిధిలోని ఉత్తమ సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా మోదుగు వేలాద్రి ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.

**నమ్మకాన్ని నిలబెట్టిన విధి నిర్వహణ :** ట్రెజరీ కార్యాలయంలో ప్రజలు, ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, బిల్లులు, జీతభత్యాలు, పెన్షన్లు తదితర అంశాల్లో విధులు ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి పనిలో నిబంధనలను పాటిస్తూ, సమయపాలనతో వ్యవహరిస్తూ, కార్యాలయ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం మోదుగు వేలాద్రికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. కేవలం అధికారిక బాధ్యతలకే పరిమితం కాకుండా సహ ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, అందరినీ కలుపుకొని సమన్వయంతో ముందుకు సాగడం ఆయన ప్రత్యేకతగా సహ ఉద్యోగులు పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను ఒక విధిగా కాకుండా సేవగా భావించి పనిచేసినందుకే ఈ ఉత్తమ సేవా పురస్కారం దక్కిందని అభినందించారు.

**సహ ఉద్యోగుల ఆత్మీయ అభినందనలు :** ఉత్తమ సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా ప్రశంసా పత్రం అందుకున్న మోదుగు వేలాద్రిని సహ ఉద్యోగులు హృదయపూర్వకంగా అభినందించారు. ఆయనకు లభించిన ఈ గుర్తింపు వ్యక్తిగత గౌరవమే కాకుండా కార్యాలయంలో క్రమశిక్షణ, నిబద్ధత, మానవీయతతో పనిచేసే ప్రతి ఉద్యోగికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో ముందుకు సాగుతూ, సహ ఉద్యోగుల సహకారాన్ని గౌరవిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు లభించిన ఈ ప్రశంసా పత్రం ఆయన సేవా ప్రస్థానంలో మరుపురాని మైలురాయిగా నిలిచిపోతుందని సహ ఉద్యోగులు ఆకాంక్షించారు.

# సమాజసేవకు విశ్రాంత ఉద్యోగులు పునరంకితం కావాలి

**'ప్రణామ్' ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**సీనియర్ సిటిజన్లకు క్రీడా పోటీలు.. 70 ఏళ్లు దాటిన వారికి ఆత్మీయ సన్మానం**




**హనుమకొండ,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** : విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అనుభవంతో సమాజసేవకు పునరంకితం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని రెడ్‌క్రాస్ 'ప్రణామ్' సీనియర్ సిటిజన్స్ సెంటర్‌లో వయోధికులకు క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే 70 ఏళ్లు పైబడిన 26 మంది సీనియర్ సిటిజన్లను ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి పెండ్యాల కొమురయ్య అధ్యక్షత వహించగా, బూర రాజేందర్ సభా సంధానకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పి. విజయచందర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విశిష్ట అతిథి పెద్ది వెంకటనారాయణ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా బ్లడ్ బ్యాంక్, తలసేమియా సేవలు, మహిళలకు టైలరింగ్ శిక్షణ, అనాథ ఆశ్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశ జనాభా పెరిగిన దృష్ట్యా సామాజిక బాధ్యత మరింత పెరిగిందన్నారు. డిజిటియు రాష్ట్ర అధ్యక్షుడు, క్రీడల కమిటీ సభ్యులు కొమురయ్య పెండ్యాల మాట్లాడుతూ దశాబ్దాల పాటు ఉద్యోగ సేవలు అందించిన వారు ఇకపై సామాజిక సేవలపై దృష్టి సారించాలని కోరారు. 'ప్రణామ్' తరఫున విద్యార్థులకు ఐటీ, ఏఐ రంగాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వలుపదాసు రవీంద్ర, ఎడ్ల కొమురయ్య, ఇమ్మడి సిద్ధేశ్వర్, ఎస్.ఐ. ఇక్బాల్, గుర్బోయిన రాజేందర్, చల్ల గురుగుల దళపతి, పి. అనిల్‌కుమార్, ఆర్. సంపత్, అబ్దుల్లా ఖాన్, నర్సింహారెడ్డి, ఎం. సుధాకర్ సహా సుమారు 110 మంది సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

# స్మైల్ హైస్కూల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు.!



**హనుమకొండ,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** : హనుమకొండ పట్టణంలోని కుమార్ పల్లి ప్రాంతంలోని టైలర్ స్ట్రీట్లో గల స్మైల్ డీజీ హై స్కూల్లో శనివారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 1947 ఆగస్టు 15 భారతదేశ చరిత్రలో అత్యంత పవిత్రమైన, చారిత్రక దినం అని అన్నారు. ఇదే రోజున భారతదేశం సుమారు 200 ఏళ్ల బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది, ఒక స్వతంత్ర సార్వభౌమ దేశంగా అవతరించిన దినంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏటా ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవంగా జాతీయ పండుగగా జరుపుకుంటామని ఆయన అన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ త్రివేణి మాట్లాడుతూ...మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ ల వంటి ఎందరో యోధుల త్యాగాలను ఈ రోజు స్మరించుకుంటాం అని అన్నారు. అనంతరము వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో విజయము పొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస వర్మ బహుమతులు ప్రధానం చేశారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థలో వైభవంగా 80వ స్వాతంత్ర దినోత్సవం



**హైదరాబాద్, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** : హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థలు, లయన్స్ క్లబ్ హైదరాబాద్ హైటెక్ సిటీ మరియు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యాసంస్థల ప్రాంగణంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ కుంచాల శ్రీనివాస్ స్పాన్సర్‌షిప్ అందించారు. ఈ కార్యక్రమానికి హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల చైర్మన్ పటాన్ ఉమ్మర్ ఖాన్ అధ్యక్షత వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తమ సంస్థలో అందిస్తున్న కోర్సుల ద్వారా దివ్యాంగులైన (డెఫ్) పిల్లలను అభివృద్ధి పథంలో ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో వివరించారు. 'వికసిత్ భారత్' లక్ష్యంలో భాగంగా డిజేబుల్డ్, నాన్-డిజేబుల్డ్ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములై దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్, రీజినల్ చైర్‌పర్సన్ జాజుల అంజయ్య మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కొనియాడారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ కుంచాల శ్రీనివాస్ విద్యార్థుల ప్రత్యేక భాషలో (సైన్ లాంగ్వేజ్/సంకేత భాషలో) శుభాకాంక్షలు తెలుపుతూ వారిని ఉత్సాహపరిచారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ముగం, ఎల్. భిక్షపతి అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ సోదరుడు హబీబుల్లా ఖాన్ నగదు ప్రోత్సాహకాలను అందజేయగా, ఇతర విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గౌస్మద్దీన్, ట్రెజరర్ కె. శ్రీనివాసరావు, నీరజ మేడమ్‌తో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీమతి నీరజ మేడమ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# జగద్గిరిగుట్టలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జగద్గిరిగుట్ట, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** :అశోక చక్ర దివ్యాంగుల, వితంతుల, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 126 డివిజన్ జగద్గిరిగుట్ట, మగ్దూమ్ నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు కురాల ఏసుబాబు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లలిత మేడం, కేవీ సత్యనారాయణ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కురాల ఏసుబాబు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకల్లో సంఘం వైస్ ప్రెసిడెంట్ వై. యాదగిరి, ప్రధాన సలహాదారుడు డి. శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి. రాము, ప్రచార కార్యదర్శి టి. శంకర్, కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వరప్రసాద్, రేఖ, కరుణ, శీను, లలిత, గోపాల్, సురేష్, చంద్రయ్యతో పాటు ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.